16 నుంచి జనవరి 13 వరకు ధనుర్మాస ఉత్సవాలు

మలక్‌పేట : దిల్‌సుఖ్‌నగర్ ఆండాళ్ నిలయంలో 16 నుంచి జనవరి 13 వరకు 38వ తిరుప్పావై ప్రవచనాలు (ధనుర్మాస ఉత్సవాలు) నిర్వహించనున్నట్లు నిర్వాహకురాలు లక్ష్మీదేవి తెలిపారు. 16న తిరుప్పావై ప్రవచనం, మొదటి పాశురం మార్గళిత్తింగల్‌పై ప్రవచనం సాయం త్రం 6:30 – రాత్రి 8 గంటల వరకు కొనసాగుతాయన్నారు. జనవరి 2 గురువారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారదర్శనం, 5న ఏత్తకలంగళ్, మాతృ శ్రీరిందాదేవి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం, సాయంత్రం 7 : 30 కురిందా శరణ్య కూచిపూడి నాట్యమండలి, యశోదాదేవి బృందంతో ప్రదర్శన, 8న దీపోత్సవం, మంగళశాసనం, 11 న కుడారై వెల్లుంశీర్ (ఆండాళ్ మా తకు నీరాటోత్సవం), అక్కారవడిషల్ (108) గంగాళాలతో ప్రసాద నివేదన, 13న వంగక్కడల్ కడైంద, భోగి, గోదా కల్యాణం సన్మానంతో ధనుర్మాస వ్రత సమాప్తి జరుగనుందన్నారు. ప్రసాద కైంకర్యం, కల్యాణం చేయదలచే వారు ఆండాళ్ నిలయం వారిని(సెల్‌నం. 8688157009 సంప్రదించాలని తెలిపారు.

కట్టమైసమ్మ ఆలయ పునర్నిర్మాణ పూజ

మెహిదీపట్నం : కార్వాన్, లంగర్ హౌస్ కట్టమైసమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ఆదివారం పూజలు చేశారు. లంగర్‌హౌస్‌లోని స్తంభాల మైసమ్మ, ఊర పోచమ్మ, గుండు పోచమ్మ, నల్లపోచమ్మ, బుజిలి మహంకాళి ఆలయాల్లో బస్తీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి బుజిలి మహంకాళి ఆలయక మిటీ చైర్మన్ బోగి పరమేశ్‌కుమార్, దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు బోగి బాల్‌రాజ్ పూజలు చేశారు. అరవింద్, మధుసూదన్, శివశంకర్, పూర్ణ చందర్, దేవ్‌రాజ్, శ్రీకాంత్, పాండు పాల్గొన్నారు.

ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, డిసెంబర్ 15: రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. సరస్వతిగూడలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కవిత నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్‌ను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. దెబ్బడగూడలో అయ్యప్పలు నిర్వహించిన ఇరుముడి పూజలో పాల్గొని, అయ్యప్పలను దర్శనం చేసుకున్న తర్వాత శాలువాతో సన్మానించారు. తిరిగి వెళుతూ గ్రామంలో మహిళలతో ముచ్చటించి, వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫించన్లను పెంచడం లేదని, హామీలను అమలు చేయడం లేదని సబితా ఇంద్రారెడ్డికి గ్రామస్తులు వివరించారు. ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి హామీలను అమలు చేయడం లేదని, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు.

ప్రజలు కాంగ్రెస్ పాలనపై విసుగుచెందారు..

ప్రజలు కాంగ్రెస్ పాలనపై విసుగుచెందారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 నెలలు అవుతున్న హామీలను అమలు చేయడం లేదని పేర్కొన్నారు. పైగా మాజీ సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులపై విమర్శలు చేస్తు, ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైఎస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాము, జంగయ్య, దేవేందర్, గణేశ్, డైరెక్టర్ ఆనంద్, మాజీ ఉప సర్పంచ్ గోపిరెడ్డి కవిత, నాయకులు సురుసాని కొండల్‌రెడ్డి , బర్కం వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ సురేశ్, సురుసాని సుదర్శన్‌రెడ్డి, సన్నీళ్ల వెంకటేశ్‌గౌడ్, రాజు నాయక్ పాల్గొన్నారు.

దెబ్బడగూడలో మహిళతో ముచ్చటిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సమగ్రాభివృద్ధే .. ప్రధాన లక్ష్యం

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

గాంధీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, డిసెంబర్ 15 : నియోజకవర్గం సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవకాశమున్న ప్రతీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాలని, దానికి సహకారం అందిస్తామన్నారు. కాలనీ ప్రజలు, మహిళలు, వయో పౌరులు సమావేశాలు నిర్వహించుకోవాడానికి కమ్యూనిటీ హాళ్లు ఉపయోగపడతాయన్నారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. కాలనీవాసులు తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ముంపు సమస్యను పూర్తిగా పరిష్కరించామని గుర్తు చేశారు. జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ముద్దగౌని సతీశ్ కుమార్‌గౌడ్, జగన్మోహన్‌రావు, గంగం శివశంకర్, సతీశ్ చౌదరి, సుమన్‌గౌడ్, మల్లారెడ్డి, నర్సింహా రెడ్డి, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

దృష్టి మళ్లించేందుకే వసతిగృహాల సందర్శన

మాట్లాడుతున్న తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్ కుమార్

మలక్‌పేట, డిసెంబర్ 15 : బడ్జెట్ సమావేశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలు, గురుకులాల్లో సీఎం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఆర్డీఓలు, స్పెషల్ ఆఫీసర్స్ విజిట్ చేస్తున్నారని తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్ ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలపై అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడాది నుంచి పోరాటం చేస్తున్నామన్నారు. ఆదివారం మూసారాంబాగ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 రోజుల క్రితం పెంచిన డైట్ చార్జీలు, మెనూను అమలు పరిచేందుకు ప్రభుత్వం ఆర్భాటం చేస్తుందన్నారు. సమావేశంలో టీఎస్ఎస్ఏ ప్రధాన కార్యదర్శి నిమ్మల సతీశ్, ఆర్గనైజేషన్ అధ్యక్షుడు తరుణ్, కార్యదర్శులు ఉదయ్, భాను, చిన్న ఉదయ్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'ఆదివారం సెలవు లేకుండా పోయింది'

బడంగ్‌పేట : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన్నప్పటి నుంచి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి ఆదివారం సెలవు లేకుండా పోయింది. పండుగ, పబ్బంలేదు. అడితే ఉద్యోగాలు ఊడిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏడాది నుంచి ఆదివారం సెలవు ఇవ్వడం లేదని బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రీషన్ సిబ్బంది, వాటర్‌మెన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పారిశుధం సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం సాయంత్రం ఆదివారం ఆఫీసుకు రావాలని మెసేజ్ పెడుతున్నారని సిబ్బంది వాపోతున్నారు. భార్యాపిల్లలను చూసుకోలేక పోతున్నామన్నారు. ఇంటి పన్నులు వసూలు , అసెస్‌మెంట్ చేయడం వరకు బిల్ కలెక్టర్ల పని. అదనంగా భువన్, జనగణన, ఎల్ఆర్ఎస్ రఖాస్తుల పరిశీలన అప్పగిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించడం జరిగిందన్నారు. ఇపుడు ఇందిరమ్మ లబ్ధి దారుల ఎంపికపై మరో పని అప్పగించిన్నట్లు సిబ్బంది పేర్కొంటున్నారు. ఏ ఆపద వచ్చినా సెలవు ఇవ్వడం లేదని మండి పడుతున్నారు. పని ఒత్తిడి పెరిగి వ్యాధుల బారిన పడుతున్నారని సిబ్బంది అవేదన చెందుతున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆదివారం సెలవు ఇవ్వాలని కోరుతున్నారు. మహిళా సిబ్బంది కమిషనర్ సరస్వతిని కలిసి సెలవు రోజుల్లో మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలి

హయత్‌నగర్, డిసెంబర్ 15 : తిరుమల హౌసింగ్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీనివాస వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి అనుమగల్ జాయింట్ యాక్షన్ కమిటీలోని 12 కాలనీల నుంచి సహాయ సహకారాలు అందించాలని అనుమగల్ జాయింట్ యాక్షన్ కమిటీ సర్వసభ్య సమావేశంలో తీర్మానించినట్లు ఆదివారం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు దేవోజీ నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. అనుమగల్ జాయింట్ యాక్షన్ కమిటీకి చెందిన పి.మల్లారెడ్డి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నిక కావడంతో 12 కాలనీలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు సన్మానించారని తెలిపారు. ఆలయ నిర్మాణం స్లాబుకు అయ్యే ఖర్చు రూ.3 లక్షలు తానే చెల్లిస్తానని పి.మల్లారెడ్డి ప్రకటించారు. సీఐ నర్సయ్య రూ.51 వేలు విరాళం ప్రకటించారని తెలిపారు. సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు దేవోజీ నాయక్, జనరల్ సెక్రటరీ మాదగోని రమేశ్, ఆలయ అధ్యక్షుడు కొల శ్రీనివాస్, జేఏసీ సభ్యులు వీరస్వామి, వీరభద్రారెడ్డి, పి.శ్రీనివాస్, వెంకటరెడ్డి, వీరబాబు, రవీందర్ రెడ్డి, రాములు, ఉపేందర్ రెడ్డి, వెంకట నర్సయ్య, వెంకట రామయ్య, పుల్లారావు, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహాచారి, సూర్యనాయక్, మల్లేశ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జేఏసీ కమిటీ సభ్యులు

నేడు ప్రో కబడ్డీ జూనియర్స్ విద్యార్థులను కలువనున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ : ప్రో కబడ్డీ జూనియర్స్ విభాగంలో నాగోలు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించి పోటీలకు వెళ్లేందుకు నాగోలు పాఠశాల ప్రాంగణంలో శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతున్నారు. ప్రో కబడ్డీ జూనియర్స్ విభాగంలో జనవరి 17న మహారాష్ట్రలోని పూణేకు బయలుదేరుతారు. నాగోలు జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం (నోసా), ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోనే మ్యాట్స్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులను అభినందించి పోటీల్లో విజయం సాధించేలా ప్రోత్సహించేందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సోమవారం పాఠశాలకు విచ్చేయుచున్నారు. ఎమ్మెల్యేతో పాటుగా ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, పాఠశాల ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, నోసా ప్రతినిధులు పాల్గొంటారని హెచ్ఎం లక్ష్మీదేవి తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సైదాబాద్, డిసెంబర్ 15 : మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1969 బ్యాచ్ పదోతరగతి విద్యార్థుల ఆత్మీయన సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు కంపాక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, యూనిఫామ్స్‌ను అందజేశారు. కె.ఎస్. కుమార్, సి.వి. లక్ష్మి, ప్రభాకర్, రామకృష్ణారావుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో 40 మంది పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో హిమాయత్‌నగర్ మండల ఉప విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్.వి. అనురాధ, అడపాల నాగేశ్వరి పాల్గొన్నారు.

మధుయాష్కిగౌడ్ పుట్టినరోజు వేడుకలు

హయత్‌నగర్‌లో వేడుకల్లో పాల్గొన్న చెన్నగోని రవీందర్‌గౌడ్, పార్టీ నాయకులు

హయత్‌నగర్ : కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం హయత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డెక్కన్ ఫౌండేషన్, హెల్ప్ ఫర్ గుడ్ ఓల్డేజ్ హోంలో వేర్వేరుగా కేక్ కట్ చేసి మధుయాష్కిగౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. హయత్‌నగర్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్వామి ఫంక్షన్ హాల్‌లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కళ్లెం సుజాతరెడ్డి, మండలాధ్యక్షురాలు విజయ, ఎర్ర మహేందర్, మనోజ్‌కుమార్, ప్రకాశ్ ముదిరాజ్, వేముల శ్రీను, కల్యాణ్, దాసరమోని శ్రీను, పాండు నాయక్, గోవర్ధన్ నాయక్ పాల్గొన్నారు.

చంపాపేట, డిసెంబర్ 15 : టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ రాజకీయాల్లో విజన్ ఉన్న నాయకుడని కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ పాలక మండలి మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి అన్నారు. ఆదివారం మధుయాష్కీగౌడ్ పుట్టిన రోజు సందర్భంగా చంపాపేట రెడ్డి కాలనీలోని దివ్యాంగుల ఆశ్రమంలో రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.

సీనియర్ సిటిజన్స్ కమిటీ ప్రమాణ స్వీకారం

వనస్థలిపురం, డిసెంబర్ 15 : హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు ఆదివారం కాలనీలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా వి.సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.హరివర్ధన్, కోశాధికారిగా అల్వాల్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కృషి చేస్తామని, కాలనీ అభివృద్ధిలో భాగస్వాములవుతామని నూతన నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు మణిపాల్‌రెడ్డి, నాగరాజు, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

కీసర : కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం సెలవు, పౌర్ణమి కావడంతో భక్తులు భారీ ఎత్తున దర్శనానికి విచ్చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు కాశీవిశ్వేశ్వరాలయం, శ్రీ నాగదేవత, శ్రీ లక్ష్మీనరసింహా స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

కొనసాగుతున్న పద్యనాటక పోటీలు

తెలుగు యూనివర్సిటీ : తెలుగు భాషా, శివాని ఆర్ట్స్ అసోసియేషన్, రుద్రశివ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగుతున్న పద్యనాటక పోటీలలో భాగంగా పాలమూరు కాళావిపంచి బృందంచే పల్లేటి లక్ష్మీకులశేఖర్ రచించిన మన్యం కొండ హనుమద్దాసు పద్యనాటకానికి గుంపుల సుదర్శన్ దర్శకత్వం వహించి ప్రదర్శించారు. అతిథులు మువ్వ దేవనాథసూరి, వేముల లోకేశ్, ఏటూరి హరినాథ్, నిర్వాహకులు బొపనపల్లి పరమేశ్వర్, శివనారాయణ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా శిక్షణలో పాల్గొని మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం సైనిక్‌పురిలోని పార్కులో భారతీయ యోగా సంస్థాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. యోగాతో ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యం కోసం భారతీయ యోగా సంస్థాన్ చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు. యోగా శిక్షణకు అనుగుణంగా పార్కులను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో భారతీయ యోగా సంస్థాన్ తెలంగాణ స్టేట్ వెస్ట్ అధ్యక్షుడు ఆర్.ఆర్. యెదు కృష్ణ, సెక్రటరీ రాంజీ, యోగా సంస్థాన్ డిస్ట్రిక్ట్ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, జోన్ అధ్యక్షుడు పురుషోత్తం రావు, గోవర్ధన్‌రెడ్డి, కేంద్రం ఇన్‌చార్జి శ్రీధర్, రామతులసి, యాంకర్ జ్యోత్స్న, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

డీజే సౌండ్‌ను సీజ్ చేసిన పోలీసులు

జవహర్‌నగర్ : డీజే సౌండ్‌ను సీజ్ చేసిన ఘటన జవహర్‌నగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ రేణుకా ఎల్లమ్మకాలనీలో చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలిగించేలా శనివారం రాత్రి కొందరు డీజే సౌండ్‌ను పెట్టుకుని డ్యాన్సులు చేస్తున్నట్లు స్థానికులు 100కు డయల్‌కు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. డీజే బండి యజమాని సంపత్, ఆర్గనైజర్ దేవయ్యను అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

అంతర్జాతీయ ఫిట్‌నెస్ పోటీలకు మేడ్చల్ వ్యక్తి

మేడ్చల్ : అంతర్జాతీయ స్థాయి ఫిట్‌నెస్ పోటీలకు మేడ్చల్ వ్యక్తి ఎంపిక య్యారు. ఎక్స్‌ట్రీమ్ జిమ్ ఫిట్‌నెస్ కోచ్ శంకర్ హైదరాబాద్‌లో జరిగిన మజిల్ మేనియాలో సీనియర్ క్లాసిక్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి, బెంగళూరులో జరిగిన మజిల్ మేనియా లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపియ్యాడు. అద్భుతమైన ప్రదర్శనతో మొదటి స్థానంలో నిలిచాడు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే మజిల్ మేనియా ఇండియా ఆసియా పోటీల్లో పాల్గొన నున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, అక్కడ కూడా సత్తా చాటి మొదటి స్థానంలో నిలుస్తానని తెలిపారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీకర కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఔత్సాహిక కళాకారులు రుక్మిణి కల్యాణం అంశానికి నృత్య ప్రదర్శన చేయగా అనంతరం జరిగిన సమావేశంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, విద్యావేత్త డాక్టర్ జె.గంగాధర్, దీపక్‌కుమార్ లడ్డా, నృత్యగురువు లలితా ధనలక్ష్మి, శ్రీకర ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకురాలు, నృత్యగురువు సుమేధా జోషి పాల్గొని ఆవిష్కరించి కళాకారులను సత్కరించారు.

– తెలుగు యూనివర్సిటీ

తిరుగీతికలు ఆడియో, వీడియో ..

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 15 : సరస్వతీ పుత్ర కళాపీఠం, శ్రీరాగా క్రియేషన్స్ సంయుక్తాధ్యర్యంలో రచయిత్రి డాక్టర్ పుట్టపర్తి నాగపద్మిని రచించిన తిరుగీతికలు ఆడియో, వీడియో ఆవిష్కరణ కార్యక్రమం నఫీజ్‌రెసిడెన్సీలోని రమణాచారి కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ.. విఖ్యాత వాగ్గేయకారుడు పుట్టపర్తి నారాయణాచార్యుల కూతురు నాగపద్మిని గోదాదేవి తమిళంలో రచించిన 30పాటలను తెలుగులోకి అనువదించారని ప్రశంసించారు. సంగీతదర్శకురాలు వంశీప్రియాధర్మరాజ్ ఎంతో శ్రమపడి రాగాలను సమకూర్చి గాయనీగాయకులతో కలిసి శ్రావ్యంగా గానం చేశారని అభినంధించారు. ప్రవచనకర్త డాక్టర్ అనంతలక్ష్మి, లేళ్ళపల్లి రమేశ్, శ్రీదేవి, చంద్రశేఖర్ భరద్వాజ్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్ష .. గైర్హాజరు శాతమే అధికం

సుల్తాన్‌బజార్,డిసెంబర్ 15 : గ్రూప్–2 పరీక్ష–2024 ఆదివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు హనుమాన్‌టెక్డీలోని ప్రగతి మహావిద్యాలయం, జాంబాగ్‌లోని వివేక్ వర్ధిని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రాలలో గ్రూప్–2 పరీక్షా సజావుగా సాగింది.ఈ సందర్భంగా సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి నేతృత్వంలో ఎస్ఐ శ్వేత, ఎస్ఐ మధుసూదన్‌లు సిబ్బందితో బందోబస్తు చేపట్టారు. ప్రగతి మహా విద్యాలయం కళాశాల కేంద్రంలో ఉదయం, హధ్యాహ్నం సెషన్‌లలో 768 మంది అభ్యర్థులకు గాను 322 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. ఇదిలా ఉండగా వివేక్ వర్ధిని డిగ్రీ కళాశాలలో ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లలో 1056 మంది అభ్యర్థులకు గాను 323 మంది పరీక్షకు హాజరు అయ్యారని సుల్తాన్ బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు.

PUBLIC NOTICE

Know all men by these presents that our client Smt. M.N.Sunitha, W/o. T. Raghavacharyulu, R/o. H.No.320/LCH, Saidabad colony, Hyderabad is intending to purchase the House bearing No.16-1-24/122 SRT, consisting of Ground floor and First Floor with land admeasuring 200.53 sq.yards having total plinth area of 1790 Sq.feet i.e, Ground Floor - 800 sft. and First floor - 990 Sft. Situated at Saidabad Housing Board Colony, Saidabad, Hyderabad, from Mahanandi Thimmaiah, S/o. Late. M. Pullanna, R/o. H.No. 4-250/1., New Sarvodaya nagar colony, Meerpet village, Balapur Mandal, R.R.District for a valuable sale consideration and paid substantial amounts towards advance and part sale consideration.

Hence the general public are hereby informed that if anybody is having objections / prior agreement of sales / any charges in respect of the aforesaid property, please contact us with relevant documents within 7 days from the date of publication this notice, failing which my client will proceed with the sale transaction treating that there are no prior sale transactions or any agreements in respect of the aforesaid property.

Hence this notice.

Sd/- **G. PRABHAKAR REDDY**
Advocate
H.No.16-1-30/A/29, Saidabad Colony, Hyderabad-59. **Cell: 9391034146**